# ఆఖరి లేఖ

నడకుర్తి. ఆర్. చిన్నారిబాబు



అమ్మకు నాన్నకు అన్నయ్యకు చెల్లికి.
చంద్రశేఖర్ వ్రాయుట.

నేను క్షేమంగావున్నాను. మీరంతా క్షేమమేనని నమ్ముచున్నాను. యుద్ధపురోజులుకదా అందుచేత మీకింతవరకు ఉత్తరం వ్రాయలేక పోయాను ప్రస్తుతం కొంచెం పర్వాలేదు.
అమ్మా

ప్రస్తుతం నేను యుద్ధభూమిలో వున్నాను మా బెటాలియన్ మొత్తం ముప్పైమందిమి యిక్కడ వుంటున్నాము చలి బహువిపరీతంగా ఉంటుంది ఉదయం తొమ్మిది పది గంటలైనప్పటికికూడ సూర్యుడు కనిపించడు. ఈ చలిలో బయటికి రావాలంటే చాలా కష్టంగా వుంటుంది. అసలు శరీరం మన ఆధీనంలో ఉండదు. బినా మాకేమి బాధ లేదు. మాతృదేశాన్ని శత్రువులనుంచి రక్షించు కోవడానికై ఎన్నికష్టాలకైనా ఎదుర్కొగలము అందుకుమాత్రం గర్విస్తున్నాము శత్రువుల ఎత్తులు అవీ బహుచిత్రంగా వుంటాయి. ఎంతో జాగ్రత్తగా మసలుకోవాలి. అన్నయ్యా మొన్నఒకరోజు ఏం జరిగిందనుకున్నావ్ యుద్ధం ఆగిపోయినతర్వాత నేను, మరోనలుగురు మిత్రులుకలిసి అలా కొంచెం దూరంగా వెళ్ళాము హెల్ప్.. హెల్ప్... అని ఎవరో నీరసంగా అరుస్తుండడం నాకు వినిపించింది. ఏ సిపాయో అనుకొని మాలో ఒకమిత్రుడు అటువేపు వెళ్ళాడు. కొద్దిసేపటికి ఢాం .. అని పిస్తోలుమోత వినిపించింది. పరుగెత్తుకుంటూ అటువేపు వెళ్ళాను. మిత్రుడు నెత్తురుమడుగులో పడివున్నాడు...ద్...దుష్మన్... ఛావ్.. అంటూ అక్కడికక్కడే ప్రాణాలువిడిచాడు. నా కిష్టమైనవాడు ముఖ్యమైన స్నేహితుడు అలా చనిపోవడం నాకుచాల బాధవేసింది. కాని ఏం చెయ్యగలను. రెండు కన్నీటిబొట్లు రాల్చాను.

మరొకపర్యాయం నేను డేరాముందు నిలబడి వున్నాను. దగ్గరగా ఏదో మెరుస్తూ కనపడింది. ఏమిటో చూద్దామని చేతిలోనికి తీసుకున్నాను. ముట్టుకోగానే సర్ర్ మంటూ రవ్వలువచ్చాయి. బలంగా అవతలకు విసిరేశాను. దగ్గర్లో ఉన్నచెట్టుకు తగిలి చెవులుచిల్లులుపడేలా ఢాం అని పేలింది. అంత చెట్టూ కూకటి వ్రేళ్ళతో సహా విరిగి పడిపోయింది. ఇలాటి ఎన్నో జరుగుతుంటాయి. ప్రతిక్షణంప్రాణ గండం యుద్ధంలోకి వెళ్ళడమే తప్ప తిరిగివస్తామనే ఆశ వుండదు. మిత్రులెవరో శత్రులెవరో కూడ తెలియదు ఎవర్నీ నమ్మకూడదు. బినప టికీ మేం సైనికులం. మా అండచూసుకొని దేశం గుండెపై చేయివేసుకొని నిద్రిస్తుంది. అలాంటపుడు మేం జాగ్రత్తగా మసలుకోవాలి అనే భావం మాత్రం మాలో ఎప్పుడూ ఉంటుంది. అలా అనుకుంటే మొన్న వరసమూడురోజులు ఆహారం లేకుండా గడిపాము. మా ఉనికి తెలియచేయడానికి వీలులేదు. అందుచేత వంట చేయ వీలు లేదు. అమ్మా మరో ముఖ్య కారణమైన విషయం వ్రాస్తున్నాను. అసలు ఈ టెంటులో లైటు వెలిగించకూడదు. బినా నేను మీకు ఉత్తరంవ్రాస్తున్నాను. ఆ విషయం తలచుకుంటే ఇప్పటికీ వళ్ళు జలదరిస్తుంది ఏమిటంటేఅన్నయ్యా

మాబెటాలియన్‌కు ఒకక్రొత్తకమాండర్‌నునియమించారు. యుద్ధంసాగుతున్నరోజులు, ముమ్మరంగా పాకిస్థానీలు ఎప్పుడు వీడితే అప్పుడు దొంగచాటుగా కాల్పులు సాగిస్తున్న రోజులు. నిద్రాహారాలు మాని మేము వారినెదుర్కొంటూన్నాము, ఆరోజుల్లో మా కమాండర్ ఒక రాత్రి మోటారు సైకిల్‌మిద గస్తీ తిరుగుతూ ఒకచోట ఫ్రంట్‌వీల్ పైకి ఎత్తాడు వెల్తురు ఆకాశంలోకి ప్రసరించింది. కారణం అడిగితే ఏదో రిపేర్ కారణంగా అలా పైకెత్తానని చెప్పాడు మర్నాడు సరిగ్గా అక్కడే బాంబులు పడ్డాయి. నాకనుమానం వేసింది. తరువాత మరి రెండుసార్లు అలానే జరిగింది ఒకసారిఐతే నమ్మవచ్చు అలా వరుసగా నాలుగు రోజులు జరిగింది, బాంబులు పడి చాలనష్టం జరుగుతుంది. కమాండర్‌ను జాగ్రత్తగా కనిపెట్ట సాగాను, ఒకరోజు నలుగురు మిత్రులతో కమాండర్ డేరావద్దకు వెళ్ళాను. లోపలినుంచి మాటలు వినిపించ సాగాయి అక్కడే దాగి లోనికి చూశాము. కమాండర్ గడియారం నోటివద్ద పెట్టుకొని మాట్లాడుతున్నాడు. మర్నాడు కాల్పులు ఎక్కడ ఎలా ప్రారంభించాలో తెలియజేస్తున్నాడు. అతడు పాకిస్తానీ గూఢచారి అన్న నాఅనుమానం నిజమైంది. ఉద్రేకం అపుకోలేక పోయాను. వహ్ పాకిస్తానీ ..మార్‌లో అని గట్టిగా అరచి లోనికి దూకాము. అతను వెంటనే పిస్టల్ తీసి మాలో ఒకరిని కాల్చి చంపాడు. ముగ్గురం అతని మీద పడి పట్టుకున్నాము నగ్నంగా ఒక చెట్టుకు తలక్రిందులుగా వ్రేలాడదీసి ఒక్కసారిగా పిస్టల్స్ పేల్చాము. రెండు వందల రౌండ్స్ అతని శరీరంగుండా దూసుకుపోయాయి. అతను తెలియజేసిన ప్రకారం కాల్పులు జరిగితే తీరని నష్టం జరిగి వుండేది. తరువాత ఒక సభ జరిగింది. ఆ సభకు రక్షణ మంత్రి వచ్చారు. దేశరక్షణనుగూర్చి ఉపన్యసించిన తరువాత అంత ఘనకార్యం చేసినందుకు నన్నభినందించి షాకో మెడల్ బహూకరించారు. మిత్రులంతా సుబేదార్ శేఖర్.. హిప్పిప్‌హుర్రే... అనిఅంటుంటే నాకెంత గర్వం వేసిందనుకున్నావ్. శత్రువులెన్ని ఎత్తులు పన్నుతున్నా

వారి ఎత్తులకు పై ఎత్తులువేసి వారి నెదుర్కొంటున్నాము

అమ్మా! నాకిప్పుడు మిమ్మల్నందర్నీ చూడాలని ఉంది పెళ్ళిచేసుకొమ్మని అమ్మ ఎప్పుడూ పోరు పెడుతుండేది. కాని అమ్మా నేను త్వరలోనే వచ్చేస్తాను అప్పుడు నువ్వు చూపిన సంబంధమే ఖాయంచెయ్యి. నన్ను గూర్చి మీరేమి దిగులు పడవద్దు. త్వరలో నే యుద్ధం పూర్తవుతుంది మనకీ ఇక్కడి స్నేహితులు, చిన్నప్పటి ఆటపాటలు అన్నీ ఇప్పుడు గుర్తుకు వస్తున్నాయి అమ్మా నేను త్వరలోనే వచ్చేస్తాను వస్తానమ్మా వచ్చేస్తాను.

"ఎవరది?

అంతవరకు ఉత్తరం వ్రాస్తున్న సుబేదార్ శేఖర్ అదిరిపడి లైటార్పి వేశాడు నైట్‌డ్యూటీ ఆఫీసర్ బలదేవ్‌సింగ్ కోపంతో వచ్చాడక్కడికి

ఏం చేస్తున్నావ్? గంభీరంగా అడిగాడు

లె.. లెటర్ వ్రాస్తున్నాను సాబ్

టైమెంత?

రెండున్నర కావస్తోంది సాబ్

ఈ టైమ్‌లో టెంట్స్‌లో లైట్లు వెలిగించ కూడదు.

అవును సాబ్.

మరి నువ్వు చేస్తున్న దేమిటి

సాబ్...సర్ది చెప్పబోయాడు సుబేదార్.

సరే ఏం వ్రాశావో చదువు

అంతవరకూ వ్రాసిన ఉత్తరం అంతా చదివాడు శేఖర్

సుబేదార్‌సాబ్ బాధ్యత కలిగిన ఆఫీసరు మీరు. మా నిబంధనలకు వ్యతిరేకంగా ఈ టైమ్‌లో లైట్లు వెలిగించారు. దీనివల్ల జరిగేదేమిటో మీకు తెలుసు మా మీరు ఇలా చేశారు, శిక్ష తెలుసా? గంభీరంగా అడిగాడు బలదేవ్‌సింగ్.

సుబేదార్ మాట్లాడలేదు

సరే, నీ ఆఖరి కోరిక ఏమిటో తెలియజెయ్యవచ్చు

అదిరిపోయాడు సుబేదార్ శేఖర్.

ఆ ఉత్తరంలో చివరిగా రెండు వాక్యాలు వ్రాయి అంటూ ఇలా చెప్పాడు బలదేవ్‌సింగ్.

బాధ్యతకలిగిన ఆఫీసర్నైయుండి అర్ధరాత్రి ఈ ఉత్తరం వ్రాస్తూండగా చూచిన మా ఆఫీసర్ నన్ను పిస్టల్‌తో పేల్చివేశాడు.'

లెటర్ చేతికి తీసుకున్నాడు బలదేవ్‌సింగ్.

అమ్మ, నాన్న, అన్నయ్యచెల్లి తన దేశం మిత్రులు అందరూ గుర్తువచ్చారు సుబేదార్ శేఖర్‌కి

కళ్ళు మూసుకున్నాడు శేఖర్.

పిస్టల్ ధన్‌మని పేలింది.

★

# సావిత్రి పెళ్ళి

[34 వ పేజీ తరువాయి]

పెరటి చీడీల మీద కూర్చుని విరిసిన గులాబీని చూస్తోంది. గులాబీ రేకులపై మంచు బిందువులు అందంగా మెరుస్తున్నాయి టంగు మని చప్పుడు చేస్తూ చీడీల మీద చిన్న గులకరాయి పడింది. తలెత్తి చూస్తే ఎదటి మేడ మీద అద్దెకుంటున్న కాలేజీ అబ్బాయి కన్పించాడు. "ఎంత ధైర్యం!" అనుకొన్నది

ఈ అబ్బాయిని ప్రేమిస్తే సినిమాలలోలాగా తన ప్రేమ ఫలిస్తే, అతనే తనను చేసుకుంటాడు మొన్న సినిమాలో రేపవళ్ళు అమ్ముకొనేపిల్లని జిల్లాధికారి చేసుకోలేదూ అంతకంటె తీసిపోయానా నేను ఇలా ఆలోచించుకొని, ఇంకా తనవైపే చూస్తున్న ఆ అబ్బాయివైపు చిరునవ్వు విసిరింది. ఫలితంగా మరునాటి మధ్యాహ్నం తండ్రి యింట్లో లేనిసమయంలో గాఢంగా నిద్రపోతున్న సావిత్రికి మధురానుభూతి కలిగింది మెల్లగా కళ్ళువిప్పితే ఎదురుగా ఆ అబ్బాయి బలంగా అతనిచుట్టూ చేతులు పెనవేసింది అతని మగసిరి ఆమెనోడించింది. ఆమె అంగాంగాన్ని పులకింపచేసింది. అతడు ఆనందంగా ఆయాస పడసాగాడు. ఆమె నిస్సహాయంగా ఆనందిస్తూ కళ్ళు మూసుకున్నది. ఆవేశం, ఉద్రేకం ఒకరినుండి ఒకరికి ఏదోవింత అనుభూతి. "సావిత్రీ!" పిడుగులాంటి పిలుపుతో వాళ్ళిద్దరి మైకం వీడింది. ఎదురుగా బద్దలైన అగ్నిపర్వతంలా బుసలుకొడుతున్న తండ్రి అతడు ఒక్క దూకుడుకి పారిపోయాడు. నడుముకున్న బెల్టు ఊడదీసి తాటవూడేలా, దెబ్బలు పడుతున్నది. కళ మానవశరీరం మీద అనే విచక్షణలేకుండా బాదాడు. కొట్టిన దెబ్బలవల్ల సావిత్రి స్పృహ లేకుండా పడిపోయింది. కోపంగా తండ్రి బయటకు వెళ్ళిపోయాడు గుంపుగా చేరిన యిరుగు పొరుగులు క్షణంలో ఏం జరిగిందో గ్రహించగల్గారు. సావిత్రికి తెలివివచ్చేటప్పటికి సన్నగా చీకట్లు ముసురుకుంటున్నాయి. ఆ దెబ్బతో సావిత్రి పదిరోజులు మంచమెక్కింది. ఈ గొడవలో ఆ అబ్బాయిగది ఖాళీచేసి వెళ్ళిపోయాడు. కొలకన్నె తననెవరో తరుముకున్నట్లు పరిగెడుతోంది సావిత్రి చిన్నప్పుడు పాతికేండ్లు సావిత్రికింకా పెళ్ళికాలేదు. తండ్రి ఆమెకు సంబంధాలుచూస్తూనే వున్నాడు. కాని సావిత్రికింకా పెళ్ళికాలేదు. కట్నం నచ్చితే పిల్ల నచ్చకపోవడం అందూ నచ్చితే సావిత్రి గురించి పుకార్లు వాళ్ళకు చేరడం అంతటితో వాళ్ళు నానాగోలా చేసిపోవటం, వీటితో రామనాథం గారి ప్రాణం విసిగిపోయింది. ఆయన ఏ ప్రయత్నమూ చేయకుండా వూరుకున్నాడు. ఆ రోజు సావిత్రి బజారుకెళ్ళి వస్తున్నది పదిమంది రౌడీలు వెంటపడ్డారు 'చింతచెట్టు చిగురు చూడు. చిన్నదాని సొగసు చూడు' ఓ సిలక సెయ్యి పట్టుకోరా. మూత్తై బజారుదానిలాగే వుంది" ఒకడు ధైర్యంచేసి ఆమెచెయ్యి పట్టుకొన్నాడు.

"వదులు వదులు భయంతో కేకలు వేస్తోంది సావిత్రి ఆ వీధిలో కాపురం వుంటున్న కనకమ్మ గబగబా వచ్చి" చెయ్యివదలరా రంగా! సావిత్రి ఆ పిల్లనట్టా బెదరగొట్టడానికి. 'నీ దయ కనకమ్మత్త' సావిత్రివైపు గుటకలు మింగుతూ చూస్తున్నాడు. "పోరా" సన్నాసి! రేపురాత్రికిరా". ఇదంతా సావిత్రికి అర్థంకాలేదు. మెల్లగా నడిచిపోతోంది.

"ఆగమ్మా! పిల్లా! ఏపూరు నీది? మంచి పుష్టిగల పిల్లవి". అన్నది సావిత్రి జబ్బ పట్టుకు చూస్తూ. "రామనాథంగారమ్మాయిని," "ఆహా" అన్నది కనకమ్మ తెలిసినట్లు, "చూడు తల్లీ! వయసులో వున్న పిల్లవు. నీ కింకా పెళ్ళెందుకు కాలేదు" అన్నది ఆమె చేతిని సున్నితంగా నిమురుతూ కనకమ్మ పెట్టిన టిఫెన్ తింటున్న సావిత్రికి మమతతో నిండిన ఆమె పలుకులు అమృతపు చినుకుల్లా అనిపించాయి. తినడం ఆపి సావిత్రి మెల్లగా ఏడుస్తూ, వెక్కిళ్ళమధ్య తన కథంతా ఆమెకు వినిపించింది. "అయ్యో! ఎంత చిక్కులో వున్నావే తల్లీ! ఏం చేస్తాం అమ్మా ఆ కళ్యాణ ఘడియకోసం ఎదురుచూడు తల్లీ" అన్నది లాలనగా, లేని సానుభూతి ఒలకబోస్తూ "అప్పుడప్పుడు వస్తూవుండు సావిత్రి, ఇంద యీ మల్లెదండ నేను ఎవరికీ" అంటూ సావిత్రి జడలో తురిమింది. "వస్తానండి' అంటూ ఉత్సాహంగా వెళ్ళిపోయింది సావిత్రి ఇంతవరకూ సావిత్రిని ఏవగించుకున్నవాళ్ళేగాని, ఎవరూ ఆమెతో అంత ఆప్యాయంగా మాట్లాడినవారులేరు, ఒకే వయసు వాళ్ళయిన సీత, పార్వతి, లలిత సావిత్రితో మాట్లాడరు సావిత్రి తల్లికూడా ఆమెనెప్పుడూ అంత ఆదరంగా పలకరించలేదు. సుడిగుండంలో చిక్కుకున్న వాళ్ళకు గడ్డిపోచ పెద్ద ఆధారంగా కన్పించినట్లుంది సావిత్రికి కనకమ్మతో పరిచయం. మర్నాటి సాయంత్రం కనకమ్మ యింటికి వెళ్ళింది సావిత్రి. ఆమెను చూస్తూనే కనకమ్మ ఉప్పొంగిపోయింది. 'నా తల్లీ! వచ్చావా! రా అమ్మా రా! రావేమో అని మహా గాబరా పడుతున్నాను' తను రాకపోతే ఆమె ఎందుకు గాబరా పడుతుందో సావిత్రికి అర్థంకాలేదు. ఆమెను కాఫీ యిచ్చి త్రాగమని చెప్పి బారెడు మల్లెల దండ తలలో పెట్టి. 'సావిత్రీ నీవా గదిలో కూర్చో. నేను యిప్పుడే వస్తాను" అని కనకమ్మ వెళ్ళిపోయింది. గదిలో మంచంమీద కూర్చుని ఆలోచించుకుంటున్న సావిత్రికి నవ్వుతూ భుజంమీద చెయ్యి వేస్తున్న రంగా కన్పించాడు అతన్ని చూచిన సావిత్రికి కనకమ్మ ఎటువంటిదో, తను ఎటువంటి వూబిలో దిగబడిందో తెలిసింది ముప్పయి సంవత్సరాలు నిండుకున్న తనను, అందులో అపవాదుల పాలైన తనను, ఎవరూ చేసుకోరు. ఆ క్షణంలో ఆమె పాపపుణ్యాలను. నీతి నియమాలను విస్మరించింది. తొందర పెడుతున్న కోరిక వాంఛలను అరికట్ట లేకపోయింది. రంగాకు లొంగిపోయింది. ఇంటికి వెళ్ళేటప్పుడు సావిత్రి చేతిలో రెండురూపాయలు పెట్టింది కనకమ్మ ఇలా సావిత్రి ఒక మురికి కూపంలో కూరుకు పోయింది. ప్రయత్నించినా ఆమె యిక పైకి రాలేదు అరోజునుంచి ప్రశాంతంగా సాగిపోతోంది కనకమ్మ వ్యాపారం.

# విశేషాలు సశేషాలు

-కొడిమెల శ్రీరామమూర్తి

## రాబట్!

కలూగాలో గ్రిషిన్ అనే యువకుడున్నాడు. అతను రాబట్ అనే మరమనిషిని రూపొందించాడు. అతనితల్లికి కొంతకాలం క్రిందట సుస్తీ చేసింది. గ్రిషిన్ ఆఫీసుకు వెళ్ళినప్పుడు ఆమె ఒంటరిగా ఉండవలసి వస్తుంది. తనంతట తాను లేచిమందు కూడా వేసుకోలేదు ఆమె. ఆమెకు సహాయంగా ఉండటం కోసం గ్రిషిన్ మరమనిషిని తయారు చేశాడు. ఆ రాబట్‌లో 10వేల విడిభాగాలుంటాయి. డజన్లకొద్దీ ఎలక్ట్రిక్ మోటార్లు, 100 లైనులుగల కేబుల్ లాన్‌లు, 20 స్పర్శ యంత్రాలు. 5 టేప్ రికార్డర్లు - పనులు చేసే యంత్రాలను కలుపబడ్డాయి. ఈ రాబట్ ఉదయమే యజమానిని నిద్ర లేపుతుంది. ఆరోజు చెయ్యాల్సిన పనులను యజమానికి గుర్తుచేస్తుంది. ఇంట్లో యజమాని లేనప్పుడు ఫోన్ వస్తే రిసీవ్ చేసుకొని - యజమాని లేరని, ఆయనకేమైనా వర్తమానంచెప్తే తను చెప్తానంటుంది ఇంటికి లోపలా బయటా ఉన్న స్విచ్‌లను వెయ్యడం, తియ్యడం చేస్తుంది గది కిటికీలు తెరుస్తుంది, ఫాన్లువేస్తుంది. ఇంట్లో ఎక్కడైనా కొంచెం మంట కనిపించగానే ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేస్తుంది. గ్రిషిన్ - ప్రస్తుతం ఈ రాబట్‌కు ధ్వని సంకేతాలను గుర్తించడం నేర్పుతున్నాడు. మాస్కోలో 1971 సంII రంలో జరిగిన ఆర్థిక ప్రదర్శనలో రాబట్‌కు మొదటి బహుమతి లభించింది ఈ రాబట్ మనదేశం ఎప్పుడొస్తుందోగదా

## 5 లక్షల డాలరు

ఏభైలక్షల డాలర్లు అంటారా, దోపిడి జరిగిన న్యూయార్క్‌లో ఉన్న ఒక బ్రహ్మాండమైన హోటల్ ముందు తెల్లవారు ఝామున ఒక అందాల కారు ఆగింది, అందులో నుండి అయిదుగురు ఖరీదైన మనుషులు దిగారు. ఆ హోటల్ పేరు పియరీ 42 అంతస్తులు (మెడలు నొప్పి పెడుతున్నాయి కదూ పైకెత్తి చూడటానికి) అటువంటి హోటల్లోకి ఆ అయిదుగురు ఆగంతకులూ తమ లగేజీతో ప్రవేశించారు. హోటల్ గార్డుతో తమకు రిజర్వేషన్లు




ఉన్నవన్నారు గార్డు నిజమేననుకుని వాళ్ళను లోనికి రానిచ్చాడు, వెంటనే వాళ్ళు గార్డుకు బేడీలు వేసేశారు, ఆ తర్వాత హోటల్ సిబ్బందిలోని కొందరికి, హోటల్లో దిగినవారికి కొందరికీ సంకెళ్ళు వేసేశారు. అలా వాళ్ళచేత సంకెళ్ళు తగిలించుకున్నవాళ్ళు 19 మంది. ఈ 19 మంది నోళ్ళకు జిగురుతో ఉన్న టేపులను అంటించేశారు. వాళ్ళు 'కుయ్, కయ్' మనకుండా. ఆ హోటల్లో మొత్తం 200 ఇనపపెట్టెలున్నాయి, ఎందుకనో ఆ దొంగలు ఎంతో ఉదారంగా 50 ఇనపపెట్టెలను మాత్రమే తెరిచారు. గంటన్నరలో 36 లక్షల రూపాయలు (5 లక్షల డాలర్లు) దోచేసుకుని 'టింగురంగా' అంటూ వెళ్ళిపోయారు. మానవత్వం వహించిన ఆ దొంగలు దోచుకున్నడబ్బు. నాలుగింటికి 73 లక్షల డాలర్లు ఉండినా ఉండవచ్చని హోటల్‌వారు అన్నారు. ఇదంతా 'సెవెన్ క్రైమ్స్ సెవెన్', 'సెవెన్ గోల్డెన్ మెన్' వంటి 'క్రైం' పిక్చర్ల మహిమ. ఎంతకష్టమైన దొంగతనమైనా ఎలాచెయ్యాలి ఎలా పట్టుబడకుండా ఉండాలి. ఇటువంటి పాఠాలు ఇటువంటి సినిమాలనుచూసి నేర్చుకుని దొంగతనాలు ఎందుకుచెయ్యరు. మనస్సును కలుషితంచేసే 'క్రైం' పిక్చర్లను నిషేధించాలని ప్రభుత్వానికి ఎందుకుతోచదో, హోటల్లో జరిగిన దొంగతనాన్ని 'టెనండాఫ్ హవర్' పేరుతో ఎవరైనా ఫిలిమ్‌గా తీస్తే ప్రభుత్వం ఎంకరేజ్ చేసినా చేస్తుంది ఏమంటారు.

## వినోదంగా మారిన విషాదం

చనిపోయాడనుకున్న మనిషి తిరిగివచ్చి - కళ్ళముందు నిలబడితే ఎవరికైనా చిత్రంగా ఉంటుంది. అంతకుమించి సంతోషంగా ఉంటుంది. ధార్వార్ వాస్తవ్యుడైన శ్రీ హనుమంతలాడ్‌కు అదే జరిగింది. ఆయన కొడుకు లాన్స్‌నాయక్ యుద్ధంలో పాల్గొన్నాడు. అతను యుద్ధంలో చనిపోయాడని, యుద్ధ కార్యాలయం నుంచి ఒక సమాచారం హనుమంతలాడ్‌కు అందింది. కొడుకు ఆత్మశాంతి కొరకు తండ్రి పదవరోజున జరగవలసిఉన్న ఏర్పాట్లను పూర్తి చేయించాడు. అదే సమయంలో యుద్ధ కార్యాలయంనుంచి - లోగడ వచ్చిన సమాచారం సరైనదికాదనీ, లాన్స్ నాయక్ బ్రతికే ఉన్నాడని మరొక సమాచారం వచ్చింది. అదిచూసి ఆ ఊరిలోని ప్రజలు సంతాప దినాలను సంతోష దినాలుగా మార్చుకున్నారు. హనుమంతలాడ్‌ను ఎంతగానో అభినందించారు.

## మాటలొచ్చిన పుస్తకం

పుస్తకం మాట్లాడడం తమాషాగా ఉంటుంది కదూ. 'బ్రెయిలీ' విధానం చాలా కష్టమైంది. ఆ పద్ధతివల్ల అంధులు ఎంతైనా కష్టపడుతుంటారు తమ ముందున్నది చదవడానికి. ఇప్పుడు యుగోస్లావియాలోని శాస్త్రవేత్తలు అంధులపాలిట వరప్రసాదంగా మాటలునేర్చిన పుస్తకాన్ని రూపొందించారు. సినిమాఫిల్ములోకి శబ్దాన్ని ఏ విధంగా ఎక్కిస్తారో, అదేవిధంగా ఆ పుస్తకంలోని గీతలకి శబ్దాన్ని ఎక్కిస్తారు. పుస్తకంలోని రేఖల పరిణామాన్నిబట్టి శబ్దం పరిమాణం ఉంటుంది. పుస్తకంపై మనం మామూలుగావాడే పెన్‌వంటి ఒకసాధనం అమర్చబడుంటుంది. దాన్ని కొద్దిగా కదిలిస్తేచాలు - పుస్తకంలోని రేఖలు - ఫోటో ఎలక్ట్రానిక్ - డీకోడర్‌లోకి ట్రాన్స్‌మిట్ అవుతాయి. అటుపై అవి శబ్దాలుగా వెలువడతాయి. పెద్ద పెద్ద రచయితలు వ్రాసిన గ్రంథాలనుకూడా ఈ మాట్లాడే పుస్తకాలుగా మార్చవచ్చునట. శుభమ్.



---

హటాత్తుగా వూడిపడ్డారు పోలీసు వారు.

"కమాన్ 203 101. ఒక్కళ్ళని కూడా వదిలిపెట్టొద్దు. క్విక్." ఆ ఉరుముకు స్వర్గలోకాల్లో విహరించుతున్న జంటలు యిహలోకానికి వచ్చాయి ఎవరికి వారే పారి పోవాలని ప్రయత్నం. ఫలితం లేదు అందరూ పట్టుబడ్డారు. ఇన్‌స్పెక్టర్‌గారి ప్లాను ప్రకారం పట్టుబడ్డ ఆడ మగలకు గుండు చేయించి లారీపై జంటలుగా వూరేగిస్తారు. అందరినీ లాక్కొచ్చి ఇన్‌స్పెక్టర్‌గారి ముందు నిలబెట్టారు. వాళ్ళల్లో అర్ధనగ్నంగా తలవంచుకొని నిల్చొన్న కూతురిని చూస్తూనే కానిస్టేబుల్ రామనాథం కంపించిపోయాడు. ప్రపంచం గిర్రున తిరుగుతున్నట్లనిపించింది. మనిషి నిలువెల్లా కంపించిపోయాడు. తను చేస్తున్న పనేమిటో గ్రహించేలోపున తుపాకీ గుండు జాకెట్ లేని సావిత్రి గుండెలను, దూసుకు పోయింది.

★